విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, నవంబర్ 2022

అధికారులు నిర్లక్ష్యమే రైతులకు నష్టం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని వల్లం పాడు గ్రామంలో

నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారుల పర్యవేక్షణ లేక నేడు పంటంతా నీట మునిగిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. కోవెలకుంట్ల మండల పరిధిలోని వల్లంపాడు గ్రామంలో ఎస్ఆర్బీసీ కాలువ ఉప్పొంగి నీట మునిగిన పంటపొలాలను మంగళవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్షం. ఇంజనీర్ల పర్యవేక్షణ లోపంతో వల్లంపాడు గ్రామ రైతు తీవ్రంగా నష్టపోయారన్నారు. నల్లి, తామర పురుగులతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డటు కాలువ ఉప్పొంగి నీరంతా పంట పోలాలను ముంచిదన్నారు. కౌలు రైతులు రైతులు ఇప్పటికే ఎకరం మిర్చికి 70వేల రూపాయల దాక పెట్టుబడి పెట్టారన్నారు. అధికారులు స్పందించి పక్షపాతం లేకుండా రైతులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ కత్తి సురేష్, సర్పంచ్ గార్లపాటి జగదీశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, అమ్మడాల మద్దిలేటి, బుచ్చన్న, మండల నాయకులు లే,గ్రామ నాయకులు ,రైతులు పాల్గొన్నారు.

మెడికల్ బిల్లుల మంజూరులో జాప్యం ఇంకెంతకాలం..?

విశాలాంధ్ర - నంద్యాల : మెడికల్ బిల్లుల మంజూరులో జాప్యం ఇంకెంతకాలమని ఎస్టియు రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్. చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఎస్టియు నంద్యాల జిల్లా కార్యాలయం నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో

రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్. చంద్ర శేఖర్ మాట్లాడుతూ గతంలో ఉద్యోగులు హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న తర్వాత అయినా ఖర్చులకు సంబంధించిన బిల్లులను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వెబ్సైట్ నందు అప్లోడ్ చేస్తే రెండు మూడు నెలలలో బిల్లులు మంజూరయ్యి సంబంధిత డిడిఓలు ట్రెజరీ సైట్ లో బిలులు సమర్పిస్తే ఉద్యోగుల బాంక్ ఖాతాలో డబ్బులు జమ అయ్యేవని, కానీ ప్రస్తుతం 2022 జనవరి నుండి వైద్య బిల్లులను వైయస్సార్ ట్రస్ట్ వెబ్సైట్లో అప్లోడ్ చేస్తే వారు మాత్రం మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇస్తున్నారు. కానీ సంబంధిత సబ్ ట్రెజరీ అధికారులు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు లేనిదే బిల్లులు మంజూరు చేయమంటూ నిరాకరిస్తున్నారని,ఉన్నత అధికారులకు తెలిపిన ఎలాంటి స్పందన రాలేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 1100 మెడికల్ బిల్లులు వైయస్సార్ ట్రస్టులో ఆమోదం పొంది పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు లేని కారణంగా పెండింగ్లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలి, మాజీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ కొరకు కదలిన ఎర్రదండు

విశాలాంధ్ర - డోన్ : రుద్రాక్ష గుట్టలో బాధితులకు పట్టాల పంపిణీకై ఎర్రదండు కదం తొక్కింది ఎర్ర వస్త్రాలు ధరించి ఎర్రజెండా చేతబట్టి పట్టాల పంపిణీ చేయాలంటూ నినాదాలు చేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి పోరాటం చేసిన ప్రభుత్వాలు మారిన పట్టాలు పంపిణీ చేయడం లేదంటూ నినాదాలు చేశారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నుంచి పాత బస్టాండ్ మీదుగా రుద్రాక్ష

గుట్ట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నాయకులు ఎర్రచొక్కాలు ధరించి ఆకర్షణయంగా కనిపిం చారు. ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకె. రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యమ్.నబి రసూల్,లెనిన్ బాబు, కే రాధాకృష్ణ, పి సుంకయ్య,బాబా ఫక్రుద్దీన్,మోట్ రాము డు,నాయకులు నాగ రాముడు, ధనుంజయ, భార్గవ్, వెంకటేష్,రవిమోహన్,పులిసేఖర్, నారాయణ,వరదరాజు,పీరా, లక్ష్మీ నారాయణ, గౌండ బాషా,ప్రభాకర్,శివ ప్రసాద్, పుల్లయ్య, అబ్బాస్,కృష్ణ,వాసు,ప్రతాప్, సురేంద్ర,రణాత్,ముళ్ల బాషా, సుగుణమ్మ,జులేఖ, హసీనా, లక్ష్మీ దేవి, అనసూయమ్మ,తో పాటు పలురూ పాల్గొన్నారు

విద్యార్థులకు అర్థమయే పద్దతిలో విద్యను బోధించాలి

విశాలాంధ్ర-అవుకు : పాఠశాలలోని ప్రతి విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఇస్రా నాయక్ తండా, మన్నే నాయక్ తండా ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి అర్థమయ్యే పద్ధతిలో విద్యను బోధించి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి రాణించినప్పుడే ఉపాధ్యాయుని కష్టం కు గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రామచంద్రుడు, నరసింహ, శివరాంలు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛనుల పున:పరిశీలన

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలోని 365 దివ్యాంగుల పింఛన్ల పున పరిశీలనకు వచ్చినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల పరిధిలోని దివ్యాంగుల పింఛన్దారులు ప్రస్తుతం వారు జీవించి ఉన్నారా లేదా,ఇతర గ్రామాల్లో ఉన్నారా, ధ్రువ పత్రాలు సరైనవా లేదా అనే కోణంలో క్షేత్రస్థాయిలో గృహాల వద్దకే వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. 350 మంది దివ్యాంగులకు సంబంధించి అన్ని సక్రమంగా ఉండడంతో అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. 15 మంది లబ్ధిదారులు గ్రామాల్లో లేకపోవడంతో పెండింగ్లో ఉన్నట్టు నివేదికలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వెల్లడించారు. మండల పరిషత్ పరిపాలనాధికారిసత్తెన్న,ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని అహోబిలం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్టీల్ భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కృష్ణవేణి ప్రియ సుమారు పదివేల రూపాయల సొంత నిధులతో 150 మంది విద్యార్థులకు స్టీల్ భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ రామసుబ్రహ్మణ్యం, కృష్ణవేణి, ప్రియకు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉన్నత చదువులకు వెళ్తున్న వైద్యాధికారికి సన్మానం

విశాలాంధ్ర-చాగలమర్రి : గత మూడు సంవత్సరాల నుండి మండల ప్రభుత్వ వైద్యాధికారిగా సేవలందిస్తున్న నారాయణరెడ్డి హైదరాబాదు లో పీజీ కోర్సుకు ఇక్కడ నుంచి వెళ్తున్న సందర్భంగా వైద్యాధికారులు అంజలి, ఇమ్రాన్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగ్లవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ కు ముఖ్య అతిథులుగా జరైన ఎంపిపి వీరభద్రుడు,రాష్ట్ర వైసిపి మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్, మండల కన్వీనర్ కుమార్రెడ్డి,ఉపసర్పంచ్ సోహెల్,తోడెండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, డాక్టర్ నారాయణ రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి మండల ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఉన్నత చదువుల కోసం పీజీ వైద్య విద్య అభ్యసిస్తున్నట్లు, తనకు సహకరించిన ప్రజలకు,వైద్య సిబ్బందికి,మండల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్యులు వినయ్ ప్రేమ్చంద్, సుల్తానా,శివచంద్రారెడ్డి,పవన్,హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్లు రామలింగారెడ్డి,రామచంద్రుడు,సీతారాముడు,ప్రమీలమ్మ,ఎమ్ఎల్హెచ్పిలు, స్టాఫ్ నర్సులు,ఆరోగ్య,ఆశకార్యకర్తలు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన చండీయాగం

విశాలాంధ్ర-నందికొట్కూరు : నియోజకవర్గ పరిధిలోని పడమర పాతకోట

గ్రామంలో పార్వతి నాగేశ్వర స్వామి దేవాలయం నందు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి శత చండీయాగం కార్యక్రమానికి చివరి రోజు మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్, ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలు వేరువేరుగా పాల్గొనడం జరిగింది. వీరికి ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు స్వాగతం పలికారు. అనంతరం వారు పార్వతీ నాగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవలయ కమిటీ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర-పగిడాల : ఈనెల 18వ తేదీ నుండి తూర్పు ప్రాతకోట నాగేశ్వర స్వామి దేవాలయంలో ప్రజల క్షేమం కోరి చేపట్టిన శత చండీ యాగం మంగళవారంతో ముగిసింది. ఐదు రోజులపాటు నిర్వీర్యంగా కొనసాగిన శత చండీయాగం శ్లోకం లతో దేవాలయ ప్రాంగణం మారు మోగింది. యాగ నిర్వహణకు హాజరైన రుత్వికులు, మహాగణపతి, మృత్యుంజయ, లక్ష్మీనారాయణ, రుద్ర హెూమం మాస శివరాత్రి చండీ హెూమం, పూజలు నిర్వహించి అమ్మవారి హారతులు భక్తులకు అందజేశారు. చివరి రోజు నంద్యాల ఎంపీ బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ , రాష్ట్ర షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత , బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల సందర్శన

విశాలాంధ్ర-ఆత్మకూరుటౌన్: జిల్లా అదికారుల ఆదేశాల మేరకు మండలంలోని కృష్ణాపురం గ్రామంలో జగనన్న కాలనీలను యంపిడిఓ మోహన్ కుమార్,హౌసింగ్ డి.ఈ సందర్శించడం జరిగింది. జగనన్న కాలనీల లేఔట్ నందు లబ్ధి పొందిన లబ్దిదారులు ప్రతి ఇంటికి వెళ్ళి మోటివేట్ చేసి ఇల్లు నిర్మించుకోవలేను అని వారికి సవివరముగా తెలియజేయడం జరిగింది. వీరి వెంట వర్క్ ఇన్స్పెక్టర్ ఏపీఓ, పంచాయితీ కార్యదర్శి, ఇంజినీర్ అసిస్టెంట్ వాలింటరిలు పాల్గొన్నారు.

అబద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కిన మోడీ

విశాలాంధ్ర-ప్యాపిలి : బిజెపి పార్టీ అధికారంలోకి రాకముందు నరేంద్ర మోడీ నల్లధనం వెలకదీసి పేదలకు పంచుతామని ఆయన మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని ఇలాంటి అబద్ధాలు వాగ్దానాలతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ ప్రజలను నిలువైన మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం లక్ష్మీ ఫంక్షన్ హాల్లోకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్య మానవుని నడ్డి విరుస్తున్నారని అంతేకాకుండా మా కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్యాస్ ధర 500 రూపాయలు అయితే సబ్సిడీ రూపంలో 250 వరకు వారి అకౌంట్లో జమ చేసే వారని కానీ ఇప్పుడు మాత్రం 1150 రూపాయలు పెంచిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపి అధికారంలోకి

రాగానే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చారని కానీ ఏమాత్రం ఆచరణలో లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి జనార్దన్, నియోజకవర్గ అధ్యక్షులు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి సునీత,మండల అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, నాయకులు శేషయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: 59వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తన వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతూ కేక్ కటింగ్ 3వ వార్డు కౌన్సిలర్ మీర్ యునుస్ నిర్వహించడం జరిగింది. పట్టణం లో లింగమయ్య వీధిలో జెండా రస్తా ప్రాంతంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ ఎమ్మెల్యే ఒక్కో ఇంటికి వెళ్లి ఆ ఇంటి మహిళలను పరామర్శిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినవి లేనివి విచారిస్తున్నారు. 2012,13,14 సంవత్సరాల్లో తీవ్రమైన కరువు వచ్చినప్పుడు శిల్పా చక్రపాణి రెడ్డి ఫౌండేషన్ ట్యాంకర్లు పెట్టి వీధి వీధిలో మంచి నీళ్ల సరఫరా చేశారు. కాబట్టి, ఒక ప్రజా నాయకుడు ఏదైనా మంచి చేస్తే సామాన్య ప్రజలు మర్చిపోలేరని,ఆనాయకుడిని తమ గుండెల్లో పెట్టుకుం టారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు రషీద్, వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు ,షేక్ నూర్ మహమ్మద్ లాల్, మీర్ యునుస్, సుల్తాన్, విజయ్ చౌదరి, కలిముల్లా, శంకర్, పార్వతి,రంగస్వామి, ప్రకాష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,కమిషనర్ శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది,అధికారులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గడివేముల : పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీలో భాగంగా

గడివేముల పోలీస్ స్టేషన్ ను నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విచ్చేసిన ఎస్పీ రఘువీర్ రెడ్డికి గడివేముల ఎస్ఐ బిటీ.వెంకటసుబ్బయ్య తన సిబ్బందితో గౌరవ వందనం చేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,స్టేషన్ రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ స్టేషన్లోని అన్ని రికార్డ్స్ సరిగా ఉంచుకోవాలని, పిర్యాది దారులపట్ల మర్యాదగా నడుచుకోవాలని చట్ట పరిధిలో సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలనీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలనీ, పిడిఎస్ రైస్, గుట్కా, జూదం, నాటుసారా, అక్రమ మద్యం వంటి చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. నంద్యాల డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, పాణ్యం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్బీ సిఐ ఫయాజ్ బాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే జీఎంను కలసిన ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు రైల్వే

జీఎం అరుణ్ కుమార్ జైన్ పర్యటనలో భాగంగా మంగళవారం నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు కలిశారు. నంద్యాల నుండి తిరుపతికి ట్రైన్ వేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు ముఖ్యంగా ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి చొరవతో తిరుపతికి ట్రైన్ వేయడం జరిగింది. అలాగే తిరుపతిలో దాదాపు 8 గంటల వరకు ఖాళీగా ఉంటుందని అందువల్ల తిరుపతి నుండి చెన్నై వరకు కొనసా గిస్తే బాగుంటుందని రైల్వే జీఎంను ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డితో కలిసి కోరడం జరిగింది. నంద్యాల పట్టణంలో మూడు ప్రాంతాలలో మూలసాగరం నూనెపల్లె, పొన్నపురం ట్రాఫిక్ రద్దీ తగ్గించడం కోసం అండర్ పాసులు అడగడం జరిగింది. అండర్ పాసులు కూడా వారు పరిశీలించి తర్వాత చెప్పడం జరుగుతుందన్నారు. వైకాపానాయకులు, డిఆర్సి మెంబర్ జుబెర్ పాల్గొన్నారు.

చిన్నారి ఆపరేషన్కు ఆర్థిక సాయం చేసిన బిసి

విశాలాంధ్ర-బనగానపల్లె: మండలం యనకండ్ల గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు యస్వంత్ 6నెలలు బాబుకు నంద్యాల ఉదయానంద హాస్పిటల్లో హట్ సర్జరీ జరిగింది. ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం చిన్నారి తల్లిదండ్రులు బనగానపల్లె పట్టణంలో బిసి జనార్ధన్ రెడ్డి దంపతులను కలవగా వారు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. బనగానపల్లె పట్టణం ముత్తు మియా కాలనీకి చెందిన ఇస్మాయిల్ ఖాన్ బైక్ మీద కింద పడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వెళ్లి పరామర్శించడం జరిగింది. టీడీపీ నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోవింద్, నియోజవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు రాయలసీమ సలాం, నరసింహారెడ్డి, కార్పెంటర్ షబ్బీర్, అబ్బాస్అలీ పాల్గొన్నారు.

లోన్ యాప్ల పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-అవుకు : అవుకు పోలీస్ స్టేషన్లో గ్రామ మహిళా సంరక్షణ

కార్యదర్శులకు యాప్ లోన్లపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బనగానపల్లె సిఐ సుబ్బరాయుడు, అవుకు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలను వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరగాళ్లు మోసం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఈ విషయంపై గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. లోను యాప్స్, ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైమ్లు వివిధ బ్యాంకుల నుండి ఫోన్ చేస్తున్నాము పాస్వర్డ్ చెప్పండి అంటూ పలు రకాలుగా ఫోన్లలో వివరాలను తెలుసుకొని మోసం చేస్తున్న మోసగాళ్ల పట్ల ప్రజలకు ఇంటింటికి తిరిగి పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించే బాధ్యత మీదేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రజలను చైతన్యపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఆన్లైన్ మోసాల వలన మోసపోయిన కొందరు ఆత్మహత్యలు కూడా పాల్పడిన సంఘటనలు జరుగుతున్నాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయాలకు సంబంధించిన మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ప్రభుత్వ కుల మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగుర్ ఆర్థర్ అన్నారు. మండలంలోని కనకా కొట్టాల గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ బాల మద్దిలేటి, తాసిల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపీడీవో మంజుల వాణి,ఈ ఓ ఆర్ డి మని మంజరి,ఏఈలు నాగేంద్ర,బషీర్,ఏపీవో గౌరీ బాయ్,ఏటీఎం అంబమ,పంచాయతీ కార్యదర్శి విజయకుమార్,నాయకులు నీలకంఠేశ్వర్ రెడ్డి,పద్మనాభయ్య,దేవ సహాయం,జంగాల పెద్దన్న,శివానందరెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: పట్టణంలోని జననీ బ్యాంక్లో శాంతిరాం ఆస్పటల్ వైద్య బృందంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బ్యాంక్ చైర్మన్ రమణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. చైర్మన్ రమణ మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం ప్రారంభించి జనని బ్యాంకు దినదిన అభివృద్ధితో నేడు ఉన్నతమైన స్థితిలో ఉన్నదని దీనికి కారణం కస్టమర్లు మరియు బ్యాంకు సిబ్బంది అని అన్నారు. జనని బ్యాంక్ ఆధ్వర్యంలో మూడు నెలల కింద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని శాంతిరం ఆస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత మందులను పంపిణీ చేసి వివిధ వేదలకు సంబంధించిన వైద్య పరీక్షలను చేయడం జరిగిందని అన్నారు. జననీ బ్యాంకు ను భవిష్యత్తులో అగ్రస్థానంలో నిలుపుతాన్నారు.

25న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 25న శుక్రవారం మండల సర్వసభ్య సమావేశంను నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన మండల సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు అజెండాలో పొందుపరచిన అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు. జడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యదర్శులు,అధికారులు హాజరు కావాలన్నారు.

దివ్యాంగుల దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల దరఖాస్తులను ఎంపీడీవో శోభ రాణి మంగళవారం పరిశీలించారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన దివ్యాంగుల కు ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగా పెన్షన్ మంజూరు చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ గ్రామంలో 36 మంది పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్యాల గ్రామానికి సంబంధించిన గ్రామ వార్డు వాలెంటరి పోస్టుకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఐకెపి వెలుగు ఏపిఎం పుణ్యవతి మంగళవారం తనిఖీ చేశారు శిరివెళ్ల మెయిన్ స్కూల్, మరియు ఏపీ మోడల్ స్కూల్లో మిడ్ డే మీల్స్ ను ఆమె స్వయంగా తిని నాణ్యతను పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో ఇటీవల నూతన మెనూను ప్రకటించిన విషయం విధితమేనని అన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు మధ్యాహ్న భోజనంలో నీళ్ల చారు, నీళ్ల పప్పు, నీళ్ల చట్నీ, ఉడికి ఉడకని అన్నం తదితర నాణ్యతలేని ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆమె సూచించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

స్మశానవాటికపై నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండల కేంద్రమైన కొలిమిగుండ్ల లోని హిందూ స్మశాన వాటికపై నిర్లక్ష్యం విడనాడాలని అధికారులకు పాలకులకు బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం ఎర్ర వంక ఒడ్డున ఉన్నహిందు స్మశానవాటికను బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివ కృష్ణ యాదవ్, మండల బిజెపి అధ్యక్షులు కోనేటి వేణు యాదవ్ తదితరులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ హిందువులు అధికంగా ఉన్న కొలిమిగుండ్ల లో స్మశాన వాటికపైప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. చనిపోయిన వారి మృతదేహాలను స్మశాన వాటికి తీసుకెళ్లాలంటే స్మశాన దారంతా కంపలు రాళ్లతో నిండి ఉన్నదని, మోకాళ్లోతు మురికి నీటిలో వెళ్లి దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.బతికిన వారికి నరకం కనబడుతుందని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు కళ్ళు తెరిచి స్మశాన వాటికలో కనీస పనులు చేపట్టి తిప్పలు తప్పించాలని డిమాండ్ చేశారు.వీరి వెంట బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామసుబ్బయ్య, అనిల్, శ్రీనివాసులు ఉన్నారు.

27న మహా పాదయాత్రకు అనుమతి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : శ్రీశైల జగద్గురు పండితారాధ్య పీఠాధిపతి చేపట్టిన 650 కి.మీ. మహా పాదయాత్ర ఈ నెల 26న రాత్రికి ఆత్మకూరు పట్టణం చేరుకుంటుంది. హిందూ ధర్మ సంస్కృతి లో భాగంగా చేస్తున్న ఈ యాత్రలో స్వామి వారు 3ప్రధాన అంశాలపై ధర్మ ప్రబోధం చేస్తారు. యువత చెడు మార్గం పట్టకుండా ఉండేందుకు రైతులు సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం లాభసాటిగా చేసుకునేందుకు మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ ఈ యాత్ర లో వేలాదిగా భక్తులు, శిష్యులు పాల్గొంటున్నారు. స్వామి వారి పాద యాత్ర 27నుంచి బైర్లుటి, నాగలూటి, అంబలి హళ్లి, పెచ్చేరువు మీదుగా నల్లమల అడవి లో సాగుతుంది. మధ్యలో రెండు చోట్ల బస, భోజనం ఏర్పాటు ఉంటుంది. యాత్రికుల సంఖ్య భారీ గా ఉండటం తో డి ఎఫ్ ఓ తగు నిర్ణయం తీసుకోలేక పోయారు. అనంతరం గురు సిద్ధ స్వామిజీ బృందం మళ్ళీ వచ్చి ఎమ్మెల్యేను కలిసి పరిస్థితి వివరించారు. ఎలాగైనా అనుమతి ఇప్పించాలి అని కోరారు. దీంతో ఎమ్మెల్యే శిల్పా అటవీ శాఖ సర్వోన్నత అధికారి అయిన పీసీసీఎఫ్కు ఫోన్ చేసి మాట్లాడి ఒప్పించారు. ఎట్టకేలకు మహా పాద యాత్ర కు అనుమతి లభించడం తో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

కమనీయంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-చాగలమర్రి : పట్టణంలోని రామలింగేశ్వరాలయంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత కన్నుల పండువగా జరిగింది. స్థానిక ఆలయంలో మంగళవారం ఆలయ చైర్మన్ దుర్గం రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉభయదారుల సమక్షంలో వేదపండితులు సుబ్బుశర్మ మంత్రోచ్చారణ నడుమ కళ్యాణం కమనీయంగా సాగింది. మహిళలు భక్తులు పెద్దఎత్తున పాల్గొని కళ్యాణం తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసులుగౌడ్, చక్రపాణి, దామోదర్, రఘురామ్ పాల్గొన్నారు.

అహోబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నల్లమల అరణ్యంలో వెలిసిన అహోబిలంలో లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి వేడుకలు మంగ్లవారం వైభవంగా జరిగాయి. స్వాతిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాలినడకన నల్లమల అరణ్యం లో వెలిసిన నవ నారసింహులను దర్శించుకున్నారు. దిగువ అహోబిలంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన కొలువు ఉంచి స్వామి, అమ్మవార్ల ఎదుట సుదర్శన హెూమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేద మంత్రోచ్చారణల మధ్య స్వాతి సుదర్శన హెూమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగియగానే హెూమం నుండి వెలువడిన కాటుకను, సుదర్శన కంకణాలను భక్తులకు అందజేశారు. ఎగువ అహోబిలంలో స్వామిని క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు.

నవనారసింహాలను దర్శించుకున్న ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి మంగళవారం స్వాతి సందర్భంగా నల్లమల అరణ్యంలో వెలిసిన నవ సింహులను కాలినడకన వెళ్లిదర్శించుకున్నారు. అలాగే దిగువ అహోబిలంలో జరుగుతున్న స్వాతి సుదర్శన

హెూమంలో పాల్గొన్నారు. వైకాపా నాయకులు గంధం రాఘవరెడ్డి ఉన్నారు.

అహోబిల క్షేత్రంలో సినీ హీరో సందడి : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో యువ హీరో, డైరెక్టర్ పూరి జగన్నాథ్ కుమారుడు పూరి ఆకాష్ మంగళవారం సందడి చేశారు. పూరి ఆకాష్ ఎగువ, దిగువ అహోబిలాలోని అలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువ అహోబిలంలో స్వాతి నక్షత్రానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి ని యువ హీరో పూరి ఆకాష్ కలిసి కాసేపు ముచ్చటించారు. దిగువ అహోబిల ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న స్వాతి సుదర్శన హెూమంలో పాల్గొన్నారు. యువ హీరో ఆకాష్ ను చూడడానికి పలువురు అభిమానులు ఎగబడ్డారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, నవంబర్ 2022

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని కైరిప్పల గ్రామ పంచాయతీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించా లని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంగడి వీరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కైరిప్పల గ్రామంలోని స్థానిక ఊరి వాకిలి వద్ద ప్రధాన రహదారిపై నిలిచిపోయిన డ్రైనేజీ మురిగి నీటిని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షత జరిగిన నిరసన కార్యక్రమంలో అంగడి వీరేష్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ నీటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యకు పరిష్కారం చూపాలని పలుమార్లు సర్పంచు, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన యాటకల్లు కు వెళ్ళు రోడ్డుపై గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీరు, వర్షపు నీరు నిలిచిపోవడంతో బాటసారులకు, వాహనదారులకు సమస్యగా మారిందన్నారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మౌలిక సదుపాయాలు లేక నిత్యం ఆ కాలనీ ప్రజలు విష జ్వరాలు, వ్యాధులు బారినబడి అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువలు సరిగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తోందని, తక్షణమే డ్రైనేజీ కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ నాయకులు వీరేష్, బి.కె బద్రి, జయరాజు, ధనుంజయ, భాస్కర్, నవీన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి యువరాజు, గ్రామ ప్రజలు శంకరానంద స్వామి, వెంకట్, రాముడు లు పాల్గొన్నారు.

మా పొదుపు సొమ్ములు మాకు ఇవ్వండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఉద్యోగ, ఉపా ధ్యాయులు తమ జీతాల నుండి పొదుపు చేసుకు న్న సొమ్ములను తక్షణమే ఇవ్వాలని మంగళవారం స్థానిక ఎస్టీ భవనంలో ఎస్టియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్టీయూ సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్ శాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పొదుపు చేసుకున్న సొమ్ములను పొందడానికి నెలల తరబడి జాప్యం జరుగు తుండడం దారుణమని మండిపడ్డారు. అత్యవసర సందర్భాల్లో అవసరానికి ఉపయోగపడు తుందని పిఎఫ్, ఏపీజిఎల్ఐ పథకాలలో పొదుపు చేసుకుంటారని తెలియజేశారు. గతానికి భిన్నంగా వీటి నుంచి రుణాలు పొందడానికి తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయని విమర్శించారు. సకాలంలో డబ్బులు అందక అత్యవసర కార్యక్రమాలను వాయిదా వేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాసులు,హనుమన్న, ఎం.శ్రీనివాసులు, జ్యోతిమూర్తి, నారాయణ పలువురు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను తామే లబ్ధిదారులకు అప్పగిస్తాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : టిడ్కో గృహాల కేటాయింపులో తాత్సారాన్ని సహించబోమని, ఇలానే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఐ ఆధ్వర్యంలో తామే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగిస్తామని సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు కె.జగన్నాథం హెచ్చరించారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మంగ ళవారం ఆయన ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ .మునెప్ప,నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి మహేష్‌తో కలిసి కర్నూల్ టోల్ రోడ్డు సమీపంలోని టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కే జగన్నాథం, మునెప్పలు మాట్లాడుతూ టిడ్కో గృహాలు, ఇందిరమ్మ బిల్డింగులు పూర్తి చేసి పేదలకు ఇవ్వాలనే ఆలోచన లేకుండా మరొకసారి జగనన్న కాలనీల పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో ఏమాత్రం నివాసం ఉండడానికి వీలు లేనటువంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్భాటం చేస్తున్నారని ఆరోపించారు. రెండు సంవత్సరాలు పూర్తయితున్న అక్కడ కాలనీ నిర్మాణం చేపట్టలేదని, నిర్మాణం పూర్తయి ప్రారంభానికి నోచుకోక టిడ్కో గృహాలు, ఇందిరమ్మ బిల్డింగులు మౌలిక సదుపాయాలు లేక మధ్యలో ఆగిపోయాయని, ఈ ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే వాటిని పూర్తి చేసి అక్కడ మౌలిక వసతులు కల్పించి పేదలకు తక్షణమే ఇవ్వాలన్నారు.ఇంకా పేదలు మిగిలి ఉంటే జగనన్న కాలనీలో కేటాయించాలన్నారు. నివాసయోగ్యమైన స్థలాలను ఇచ్చి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు ఇచ్చి నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో డిసెంబర్ 5న సిపిఐ ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులను సమీకరించి కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. టిడ్కోగృహాల కాంట్రాక్టర్‌ను ఫోన్ లో సంప్రదించగా ఇప్పటివరకు 2000 గృహాలు టిట్కో అధికారులకు అందజేశామని, వీలైనంత తొందరగా మిగతా 8 వేల గృహాలను కూడా పూర్తిచేసి అందిస్తామని సమాధానం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో బీసన్న, సోమన్న, కౌన్సిల్ మెంబర్స్ రామాంజి, నీలకంతప్ప, బాబయ్య, కిట్టు, మహిళా నాయకురాలు కోటమ్మ, ఇమాంబి, ఉమా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, శరత్‌కుమార్, ఈశ్వర్ రెడ్డి, ఇర్మియలు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

విశాలాంధ్ర - హొళగుంద : అందరి సహకారంతో గ్రామాభి వృద్ధి చేపడుతున్నామని సర్పంచ్ చలువది రంగమ్మ అన్నారు పంచాయతీ కార్యాలయం లో మంగళవారం సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యం లో సాధారణ పంచాయతీ సమావేశం జరిగింది. సమావే శంలో సర్పంచ్ రంగమ్మ మాట్లాడుతూ సమావేశంలో అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగిందని గతంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. కొత్తగా చేపట్టే పనులను ప్రతిపాదించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు గుమ్మనూరు నారా యణ స్వామి ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. సమావేశంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, వార్డు మెంబర్లు మల్లయ్య, ఖాదరభాష, అమీద్, సుభాన్, అబ్దుల్, రెహమాన్, శశిధర, తోక వీరేష్,సర్పంచ్‌తనయుడుపంపాపతిఉపసర్పంచ్ భర్తదొడ్డవసప్ప పాల్గొన్నారు.

గృహ నిర్మాణం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండలంలో జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల పరిధిలోని రంగాపురం, చిన్నకడబూరు గ్రామాలలో జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న గృహాలను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ మండలానికి 1135 జగనన్న గృహాలు మంజూరు అయ్యాయన్నారు. వీటిలో ఎన్ ఎస్ - 8, బిబిఎల్ - 692,బి ఎల్ - 106, ఆర్ ఎల్ - 63, ఆర్ సి - 111,పూర్తి అయినవి - 135 ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణానికి 5.27 కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యడం జరిగిందన్నారు. వివిధ స్థాయిలలో ఉన్న 173 ఇళ్లు కూడా త్వరితగతిన పూర్తిచేసుకొని డిసెంబర్ 21న గృహ ప్రవేశాలకు సన్నద్ధం చేయాలని సూచించారు. బిఎల్‌లో ఉన్న వాటిని ఆర్‌సి స్థాయికి తీసుకో రావడానికి కృషి చేయాలని కోరారు.ఎంపిడిఓవెంకట రమణప్ప,హౌసింగ్ ఏఈ వేణుగోపాల్,వర్క్ఇన్స్పెక్టర్లునాగన్న,మాధవీలత,లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు కార్తీక,రైతు వనభోజనం

విశాలాంధ్ర-పత్తికొండ : ఈనెల 23న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మండగిరి రామలింగేశ్వర శివాలయం దగ్గర కార్తీక, రైతు వన భోజన కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం1:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న లు తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరవుతారని, పత్తికొండ ప్రాంత రైతు సోదరులు, వివిధ పార్టీల రైతు సంఘాల నాయకులు, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అమ్మాయి మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల కేంద్రమైన క్రిష్ణగిరి అమ్మాయి తప్పి పోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. వివరాలు మేరకు క్రిష్ణగిరి గ్రామానికి చెందిన షేక్ సలీం కూతురు షేక్ సానియా 9వతరగతి క్రిష్ణగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను కొనసాగిస్తుందన్నారు. సోమవారం ఉదయం స్కూల్‌కి వెళు న్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిన సానియా రాత్రి అయిన తిరిగి రాలేదన్నారు. తెలిసిన వారి వద్ద చుట్టుపక్కల బంధువుల దగ్గర విచారించారన్నారు ఎలాంటి ఆచూకీ తెలియపోవడంతో నా కూతురు తప్పిపోయిందని స్థానిక పోలీస్ స్టేషన్ ఆశ్రయించారని తెలిపారు. తండ్రి షేక్ సలీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అమ్మాయి ఆచూకీ తెలిస్తే క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపగలరని ఆయన కోరారు.

నేడు కెఈ ప్రభాకర్, శ్యాంకుమార్ వెల్దుర్తికి రాక

విశాలాంధ్ర - వెల్దుర్తి : నేడు వెల్దుర్తి పట్టణానికి మాజీ మినిస్టర్ కెఈ ప్రభాకర్, టిడిపి పత్తికొండ నియోజకవర్గం ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్‌లు వెల్దుర్తికి వస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, టిడిపి మండల అధ్యక్షులు టి. బలరాంగౌడ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కెఈ ప్రభాకర్ జన్మదిన వేడుకలు వెల్దుర్తి పట్టణంలో నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మండలంలోని టిడిపి కార్యకర్తలు అభిమానులు ప్రజలు హాజరై కెఈ ప్రభాకర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కోసిగి : సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా పథకాలు అమలు తీరును ప్రత్యక్షంగా ప్రతి గడపకు తిరిగి తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వైయస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 2వ సచివాలయ పరిధిలో మేజర్ గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ అధ్యక్షతన, మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డితో కలిసి గడవ గడపకు మన ప్రభు త్వం చేశారు. అధికారులు ఏపిఎం సత్యమ్మ,పిఆర్ ఏయి మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ ఈరన్న,మండల సీనియర్ నాయకులు నరసింహులు,వైస్‌సర్పంచ్ వాణి, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, సొసైటీ అధ్యక్షులు మహం తేష్ స్వామి, మాణిక్యరాజ్, హెులగుంద.కోసిగయ్య,వక్రానివెంకటేష్, నాడు గేనినాగరాజు, కోఆప్షన్ నెంబర్ షౌకత్, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర-సి.బెళగల్ : జగనన్న లేఅవుట్ కాలనీలో గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవోపిసి రాముడు. హౌసింగ్ ఏఈ సుమంత్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బూరందొడ్డి గ్రామంలో గృహాల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి ఇప్పటివరకు గృహాలను నిర్మించడం మొదలుపెట్టని లబ్ధిదారులందరితో మాట్లాడివారంలోగా కచ్చితంగా లబ్ధిదారులు మీ గృహాలను మొదలు పెట్టాలని అలా మొదలుపెట్టలేని పక్షంలో మూడో వ్యక్తికి గృహ నిర్మాణం చేపట్టడానికి అంగీకార పత్రం ఇవ్వాలని, మండలంలో 184 గృహాలు మంజూరు కాగా 55 గృహాలు మాత్రమే పూర్తి కావడం జరిగిందని 16 గృహాలు ఆర్ సి లెవెల్ లోను 11 గృహాలు ఆర్ ఎల్ లెవెల్‌లోను 62 గృహాలు బిబిఎల్ స్థాయిలోనూ 41 గృహాలు బిఎల్ స్థాయిలో నిర్మాణంలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎంపీడీవోతో పాటు హౌసింగ్ ఏఈ సుమంత్, ఏపీఓ లక్ష్మన్న, ఆ గ్రామ విఆర్ఓ పాండురంగయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉద్యోగుల,ఉపాధ్యాయుల పెన్షన్లకు సంబంధించిన వందల కోట్లకు పైగానే పెండింగ్లో ఉన్నట్లు జిల్లా ఖజానా శాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిన్న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర ప్రజలక, ఉద్యోగ ఉపాధ్యాయులకు అధికారంలోకి వచ్చిన వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఇంత వరకు దాని ఊసే ఎత్తడం లేదు అన్నారు. మాటతప్పని,మడమ తిప్పని ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు చాలా సభలలో చెబుతుంటారు. చేతల్లో చూపించకుండా హామీలన్నిటిని గాలికి వదిలేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు పట్ట పగలే చుక్కలు చూపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికపరమైన బకాయిలను విడుదల చేయకుండా పక్కన పెట్టిందన్నారు. ఓ పక్క పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు ఎప్పుడొస్తాయని గత కొద్ది నెలలుగా పెన్షనర్లు ఎదురుచూస్తున్నారు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు మారెప్ప,జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప,ప్రధాన కార్యదర్శి ఎస్ఎం జయరాజు, జిల్లా కార్యదర్శి ఎస్. దావీదు ,నంద్యాల జిల్లా అధ్యక్షులు పి.వి .ప్రసాద్ ప్రధాన కార్యదర్శి జే.సుదాకర్ ఉద్యోగ, ఉపాధ్యాయులు,పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువకు మార్చి చివరి వరకు నీళ్లు ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : హంద్రీనీవా కాలువకు మార్చి చివరి వరకు నీళ్లు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం నీటిని అనధికారికంగా వాడుకుంటున్నదని తెలిపారు. కల్వకుర్తిఎత్తిపోతల పథకం,పాలమూరు,రంగారెడ్డి లిఫ్ట్ఇరిగేషన్,ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు తదితర ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలం నీటిని వినియోగించుకుంటున్నారన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ప్రశ్నించడం లేదన్నారు..జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర రైతుల ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఈ సంవత్సరం అక్టోబర్ నెల వరకు ప్రాజెక్టుకు వరద నీరు ఎగువ ప్రాంతం నుండి వస్తూనే ఉన్నది,కానీ ఇన్ని వర్షాలు వచ్చి ఇంత నీటి ప్రవాహం ఉన్న హంద్రీనీవాకు డిసెంబర్ నెల చివరి వరకు నీటిని వదులుతామని అధికారులు చెప్పడం వల్ల రైతులు తీవ్ర ఆందో ళన చెందుతున్నా రు. హెచ్. ఎన్ఎస్ఎస్ క్రింద మిరప, వేరుశనగ,టమోటా, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. ఈ పంటలు మార్చి చివరకు కోతకు వస్తాయి. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న నీటి చౌర్యా న్ని జగన్మోహన్‌రెడ్డి గారు నిలదీయాలి.తద్వారా రాయలసీమ రైతులకు ప్రయోజనం జరుగుతుంది. ఈ విషయంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై రాయలసీమ రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పత్తికొండ : మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని కేఎల్ఆర్ ఎన్. కుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె అంగ న్వాడి వర్కర్స్ కు, ఆయాలకు తగు సూచన లు, సలహాలు ఇచ్చారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను, వంటగది, త్రాగునీరు,మధ్యాహ్నం భోజ నం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సిడిపిఓ సావిత్రి దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి సత్యనారాయణ, సూపర్ వైజ ర్ సౌభాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

జీఓ నెంబర్ 52ను విరమించుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 52ద్వారా శామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమిటీని వేయడానిని నిరసిస్తూ కర్నూలు జిల్లాలో అంబేద్కర్ భవన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ గా జిల్లా నలుమూల నుండి గిరిజనులు ఏకమై కర్నూలు కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన తెలియజేయడం జరిగిందని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాను పాటి నవీన్ గారు, ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల రామచంద్రయ్య, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మోపిరి సూర్య అన్నారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే 35లక్షల ఉన్నటువంటి అభివృద్ధి చెందినటీ గిరిజనులు రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో శతమతమవుతున్నారని,ఆర్థికంగా సామాజికంగా,రాజకీయంగా,అభివృద్ధి చెందినటువంటి 40 లక్షల పైచిలుకు ఉన్నటువంటి బిసిఏలో ఉన్నటువంటి బోయలను గిరిజన జాబితా లో చేస్తే ఆరు శాతం ఉన్నటువంటి రిజర్వేషన్ ఉండే అవకాశాన్ని కోల్పోతారని, ప్రభుత్వం జీవో నెంబర్ 52ను వెంటనే రద్దు చేసి ఇతర కులాలను గిరిజన జాబితాలో చేసే ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన తప్పుదారితో గిరిజనలు ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణ యంతో తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోకపోతే టీడీపీకి పట్టిన గతే పడుతుందని అన్నారు. పలు గిరిజన సంఘాలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నేషనల్ ట్రైబుల్ ఫెర్డిషన్ అధ్యక్షులు మోపిరి సూర్య ఎరుకుల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకుల కృష్ణ వారి బృందం పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని బోయినిపల్లె గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం ఇంచార్జ్ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ మధ్యా హ్నం భోజనం తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలిం చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఈఓ ఇందిరా, వెలుగు ఏపిఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కళాశాల పాత ఫర్నిచర్ వేలం

విశాలాంధ్ర - కర్నూలు : ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళా శాల (ఉర్దు బాలురు) కర్నూలు నందు ఈనెల 25సాయంత్రం 4 గంట లకు వంట పాత్రలు పాత ఫర్నిచర్,పాత ఇనుప సామాగ్రి వేలం వేయ బడును ఔత్సాహికులు రూ.5,000 ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గో నవచ్చును. వివరములకు ప్రిన్సిపాల్ కళాశాల మొహమ్మద్ యూసుఫ్ హుసెన్ (8374705454, 911524485)ను సంప్రదించగలరు.

పొదల కుంటలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి తరలిస్తున్న ట్రాక్టర్కు కాలిపోయిన సంఘటన మండల పరిధిలోని పొదులకుంట గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాల మేరకు రంగస్వామికి చెందిన ట్రాక్టర్ ముగతి ఈరన్న పొలంలోని వరిగడ్డిని తరలించడానికి తీసుకు వెళ్లాడు. వరిగడ్డిని ట్రాక్టర్‌లో వేసుకొని గడ్డివాముకు తరలిస్తుం డగా ప్రమాదవశాత్తు గ్రామంలో విద్యుత్ తీగలు వరిగడ్డికి తగలడంతో అగ్గి అంటుకొని మంటలు చెలరేగాయి.ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తు లు ట్రాక్టర్ డ్రైవర్‌ని వెంటనే అప్రమత్తం చేయగా ట్రాక్టర్ ట్రాళీ వరిగడ్డి మొత్తం కాలిపోయింది. ఇంజన్‌కు ఎలాంటి నష్టం జరగలేదు. రైతు రంగన్న జరిగిన నష్టం పై బాధలో కన్నీరు మునీరయ్యారు.

రైతుల ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద నుండి మార్లమడికి వరకు అధ్వానంగా ఉన్న రోడ్డును మంగళవారం రైతు సంఘం నాయకులు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డు మరమ్మతు చేపట్టారు కోయిల తోట రైతు సంజీవరెడ్డి మాట్లాడుతూ రోడ్డు అధ్వానంగా ఉండడం వల్ల ప్రజల రాకపోకలకు విద్యార్థులకు రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగిందని రైతుల ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల అనుమతి మేరకే రోడ్డు మరో మత్తు పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పెద్ద పెద్ద గుంతలను పూడ్చి వేసి రోడ్డు మరమ్మతు చేపట్టామని సంజీవరెడ్డి పేర్కొన్నారు.పిఐయుఎస్ ఈ సుబ్రహ్మణ్యం తోవిశాలాంధ్ర ఫోన్ ద్వారా సంప్రదించగా రైతులే గుంతలు పూడుతామంటే అనుమతి ఇచ్చామని రోడ్డు బాగున్నదని రోడ్డు మరమ్మతు చేసిన ఫోటోలు రైతులు తమకు పంపించారని సమాధానం ఇచ్చారు. కాంట్రాక్టర్ పైఒత్తిడి తీసుకువచ్చి రోడ్డు నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు.

ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో “అఖిల భారత విద్యార్థి సమాఖ్య” ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. నూతన విద్యావిధానం (నెప్ 2020) రద్దుకై పోరాడాలని పిలుపునిచ్చారలిబిభగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ బిల్లుకై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంపాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమల్లోకి తీసుకురావాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, డిమాండ్ చేశారు . విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 25వ తేదీన చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులురాజు,గురు,సమీర్,విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కర్నూలు : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందివ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే,టీటీడీ ధర్మ కర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్ 26వ వార్డులో విఠల్‌నగర్,మయూరి హెూమ్స్, న్యూ కృష్ణానగర్‌లలో స్థానిక కార్పొరేటర్ దండు లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి 65వ సచివాలయ పరిధి లోని ప్రతీ గడపకు వెళ్లిముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని, ఆయన చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,స్థానిక వార్డ్ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు...గాజుల శ్వేతారెడ్డి,మాధురి, మిద్దె చిట్టెమ్మ, సుదర్శన్ రెడ్డి,నారాయణరెడ్డి,మైతావు నరసింహులు, ఎరుకల వెంకటేశ్వర్లు, జయరాముడు, నాగలక్ష్మీరెడ్డి, విక్రమ సింహా రెడ్డి,.బాల చంద్రారెడ్డి,కో-ఆప్షన్ మెంబర్ కృష్ణ మూర్తి, కల్లూరు మండల జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి,కల్లూరు మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి,వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హను మంతు రెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయ కులు...సత్యం రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,ఉలిందకొండ కెవి. రమణారెడ్డి,దిలీప్ కర్నాటి,ఇలియాస్ అహమ్మద్, స్వరున్ రాజ్,రంగప్ప,శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి,శంకర్ రెడ్డి,పెద్దన్న,26వ వార్డులోని వైఎస్సార్‌సీపీ నాయకులు..దేవదాసు, నాగరాజు, రామ చంద్రుడు,శ్రీనివాసులు,పర్ల మల్లికార్జున,బ్రహ్మానంద రెడ్డి,చైతన్య, ఖాజాసాయి, నరసింహులు, గోపాల్ గౌడ్,రవి, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

29న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మద్దికెర : ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల దృష్ట్యా ఈనెల 29న జరుపుతున్నట్లు ఎంపీడీవో నరసింహమూర్తి తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు,సర్పంచులు హాజరు కావాలన్నారు. ఈనెల 29న ఎంపీడీవో కార్యాలయం నందు 11గంటలకు సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-సి.బెళగల్ : రైతులు మిరప వేరుశనగ పంటలపై వ్యవసాయ అధికారుల సలహాలు సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కంబదహాల గ్రామంలో ని రైతు భరోసా కేంద్రమును వ్యవసాయాధికారి మల్లేష్ కుమార్ తనిఖీ నిర్వహించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పంటల యొక్క సస్యరక్షణ పద్ధతులను రామకృష్ణ అనే రైతు పొలంలో మిరప పంట మరియు వేరుశనగ పంటలను ఆయన పరిశీలించారు. వేరుశనగ పంటలో వచ్చే లద్దె పురుగు మరియు శనగపచ్చ పురుగులను గమనించి దీని నివారణ కొరకు క్లోరిపైరిపాస్ టు ఎమ్ ఎల్ ఒక లీటర్‌కు అదేవిధంగా అదేవిధంగా కినాల్ఫాస్ టు ఎమ్ ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే మిరప పంటలోవచ్చే నల్లి, ఆకుముడుతను గమనించి దీని నివారణకు ఎకరాకి 15 నుండి 20 పసుపు, తెలుపు,నీలం జుగురు అట్టలను అతికించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారితో పాటు ఉద్యానవన సహాయకులు శశిదేవి మరియు ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - నందవరం : కర్నూలు జిల్లాలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో అండర్-14 బాలురు విభాగంలో నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తొమ్మిదో తరగతి చదువు తున్న విద్యార్థి జె. చంద్ర శేఖర్ 100మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం,600 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ హనీఫ్ తెలిపారు.వారు మాట్లాడుతూ. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపకైన విద్యార్థి చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు. క్రీడలు మాన సిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఉపాధ్యాయులు బోజరాజు, ప్రవీణ్ కుమార్, లచ్చప్ప, రామిరెడ్డి, పాఠశాల సిబ్బంది నాగరాజు శ్రీదేవి,ధనలక్ష్మి,సీఆర్పీ ఉరుకుంద అభినందనలు తెలిపారు.

బిల్లులు మంజూరు చేయడంలో అధికారులు విఫలం

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లోని ఆయా మండలాలలో అర్హులైనటువంటి గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లు మంజూరు చేయడంలో అధి కారులు ప్రభు త్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.విజయభాస్కర్ యాదవ్ మంగళవారం అన్నారు. వారు మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని అలాగే గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. అలాగే మంత్రాలయంలో ఉన్నటువంటి గృహ నిర్మాణ కార్యాలయము మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయానికి తాళం వేసి ఏ ఒక్క అధికారులు కూడా రా లేకపోవడం చాలా దారుణమని అన్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు అర్హులు అయినటువంటి గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లు మంజూరు చేసి గృహ కార్యాలయం కూడా సమయపాలన పాటించాలని వారు అన్నారు. గృహ నిర్మాణ కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో గృహ కార్యాలయం ముందు కార్యాలయానికి సిపిఐ వినతిపత్రాన్ని అతికించారు. సీపీఐ మండల నాయకులు గబ్రేలు, మహాదేవప్ప అనిఫ్ పాల్గొన్నారు.

ఎస్సై చొరవతో తెగిపోయిన బ్రిడ్జి పునరుద్ధరణ

విశాలాంధ్ర-కృష్ణగిరి : గత కొన్ని రోజుల క్రితం వర్షాల వలన అధిక నీటి ప్రవాహంతో కంబాలపాడు వంక వాగు బ్రిడ్జి తెగిపోయినది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. క్రిష్ణగిరి ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి చొరవతో మంగళవారం తెగిపోయిన బ్రిడ్జిని పునరుద్ధరించాడు. కంబాలపాడు, కోయిలకొండ రహదారి మధ్యలో ఉన్న వాగు వంక బ్రిడ్జి వర్షాలకు తెగిపోయిన విషయం తెలిసినదే క్రిష్ణగిరి కంబాలపాడు, కోయిలకొండ గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఎస్సై ఇరు గ్రామాల ప్రజలతో మాట్లాడి జెసిబి, ట్రాక్టర్లుతో సిమెంట్ గోనలు వేసి మట్టి తోలి బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరికి రావాలంటే ఆలంకొండ, కటారి కొండ, చిట్యాల, కోయిలకొండ గ్రామాల ప్రజలు ఇదే దారిలోనే రావాలి. ఈ గ్రామాల ప్రజలు అవసరం నిమిత్తం మండలానికి రావాలంటే డోన్ కి వెళ్లి వెల్దుర్తి మీదగా క్రిష్ణగిరికి రావాలి ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో తమ సిబ్బంది ఇరు గ్రామాల ప్రజలు కలిసి తెగిపోయిన బ్రిడ్జిని పునరుద్ధరించారు. గ్రామాల ప్రజలు ఎస్సై కి కృతజ్ఞతలు తెలిపారు.